# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 120 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 28 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

### వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు

**హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం):** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్టలను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం.

# కాంగ్రెస్ పార్టీకి గ్రేటర్ పీఠం దక్కేనా!

### జిహెచ్ఎంసి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పొత్తుల పొద్దు పొడిచేనా..

### ప్రత్యర్థిగా నిలిచేది బిఆర్ఎస్ పార్టీనా..! బిజెపి పార్టీనా..!

**హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)**




తెలంగాణలో రాజకీయాలు ఈ సంవత్సరం ముగిసే నాటికి ఆసక్తికరమైన మలుపులు తిరుగుతున్నాయి.ఇటీవల 300 డివిజన్లుగా జిహెచ్ఎంసిని విస్తరించిన నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఎవరికి పీఠం దక్కుతుంది అనే అంశం చర్చకు తెరతీసింది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలు, కుల గణన వంటి అంశాలపై దృష్టి సారించింది. కానీ ప్రశ్న ఏమిటంటే, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) తప్ప బిజెపి (భారతీయ జనతా పార్టీ) కాదా అనేది ప్రశ్నార్థకం ! దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణలో ఎందుకు వెనుకబడింది ? ఐనా ఈ స్థితిలో కూడా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో కాంగ్రెస్ సొంతంగా విజయం సాధించగలదా అంటే అదీ ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి అనే చర్చ నడుస్తోంది. ఇటీవలి ముగిసిన పంచాయితీ ఎన్నికలు, వాటి ఫలితాలు మరియు రాజకీయ సమీకరణాలు ఆధారంగా.కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ మాత్రమేనా, బిజెపి కాదా? అనేది సందేహం కలుగుతోంది. కానీ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో, 2025 గ్రామ పంచాయతీ ఎన్నికలు (డిసెంబర్11,14, 17 తేదీ వరకు మూడు దశల్లో జరిగినవి) రాజకీయ చిత్రాన్ని స్పష్టం చేశాయి.కాంగ్రెస్ సుమారు 60% గ్రామ పంచాయతీల్లో విజయం సాధించి, గ్రామీణ ప్రాంతాల్లో తన బలాన్ని నిరూపించుకుంది.బిఆర్ ఎస్ రెండో స్థానంలో నిలిచి, గ్రామీణ బలాన్ని కాపాడుకుంది, దీని ద్వారా కాంగ్రెస్‌కు చెక్ పెట్టే స్థాయిలో ఆందోళనలు చేపట్టింది అనేది వాస్తవం. మరోవైపు బిజెపి మూడో స్థానానికి పరిమితమైంది, దీనివల్ల ఆ పార్టీ ఊపు తగ్గినట్లుగా సూచిస్తోంది. బిఆర్ఎస్ కాంగ్రెస్‌కు ప్రధాన ప్రతిపక్షంగా కనిపిస్తున్నప్పటికీ, బిజెపిని పూర్తిగా తోసిపారేయనక్కర్లేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 8 సీట్లు గెలిచి బలపడింది, కానీ 2023 అసెంబ్లీలో 8 సీట్లు మాత్రమే సాధించింది. పంచాయతీ ఎన్నికల్లో బిజెపి ఊపు తగ్గడం వల్ల రాష్ట్ర స్థాయి ప్రత్యామ్నాయంగా ఎదగడానికి అడ్డంకిగా మారిందని పిస్తోంది. అయితే, జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక (నవంబర్ 2025)లో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ ఎస్ మధ్య త్రిముఖ పోటీ జరిగింది, ఇది బిజెపి ఇంకా రేసులో ఉందని సూచిస్తోంది. మొత్తంగా చెప్పాలంటే, బిఆర్ ఎస్ ప్రధాన ప్రత్యామ్నాయం కాగా, బిజెపి ఇంకా పూర్తి స్థాయిలో ఎదగాల్సి ఉంది. అలాగని బిజెపి ప్రత్యామ్నాయం కాదని చెప్పలేము, కానీ ఇంకా బలహీనంగా ఉంది అనేది నిజం. దేశంలో అధికార పార్టీ అయిన బిజెపి తెలంగాణలో ఎందుకు వెనుకబడింది అనే చర్చ ఈ మధ్య కాలంలో నడుస్తోంది.

దేశవ్యాప్తంగా మూడోసారి అధికారంలో ఉన్న బిజెపి, తెలంగాణలో ఎందుకు వెనుకబడిందనేది ఆసక్తికరమైన ప్రశ్న. ఇందుకు కొన్ని ముఖ్య ఉన్న కారణాలు ఉన్నాయి అందులో పార్టీ సంస్థాగతంగా బలంగా లేనందున 2025 పంచాయతీ ఎన్నికల్లో బిజెపి ఊపు తగ్గడం జరిగింది. దాని ప్రభావం గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పార్టీ బలహీనతను ఎత్తి చూపిస్తోంది. తెలంగాణలో రాష్ట్ర ఆకాంక్షలు, నీటి సమస్యలు వంటివి ప్రధానంగా ఉన్నాయి. వీటిని బిఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీలు బాగా ప్రచారం చేస్తున్నాయి. బిజెపికి జాతీయ అజెండా (హిందుత్వ, ఆర్థిక సంస్కరణలు) తెలంగాణలో మద్దతు లభించలేదు.

అంతర్గత విభేదాలు మరియు నాయకత్వ సమస్యలు కారణంగా తెలంగాణ బిజెపి లో ఎమ్మెల్యే లు, ఎంపి ల మధ్య అంతర్గత కలహాలు, గ్రూపు రాజకీయాలు ఉన్నాయి, ఇది పార్టీని బలహీనపరుస్తోంది. కేంద్ర నాయకత్వం (నరేంద్ర మోదీ, అమిత్ షా) దృష్టి జాతీయ స్థాయిలో ఉండటం వల్ల రాష్ట్ర స్థాయి వ్యూహాలు లోపభూయిష్టంగా ఉ న్నాయి. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు (మహాలక్ష్మి, రైతు భరోసా) గ్రామీణ ఓటర్లను కొంతమేరకు ఆకర్షించాయి. బిఆర్ఎస్ నాయకుడు కెసిఆర్ రాష్ట్రీయ అంశాలపై ఆందోళనలకు పిలుపు ఇవ్వడం,ఆ పార్టీ శ్రేణులు ఆ పిలుపును చేపట్టడం వల్ల ఆ పార్టీ ఇంకా బలంగా ఉంది. అదనంగా కల్వకుంట్ల కవిత వంటి నాయకులు బిఆర్ఎస్ పై దాడి చేయడం కాంగ్రెస్‌కు లాభిస్తోంది.అప్పటి పరిస్థితులు ప్రకారం 2024 లోక్‌సభ ఎన్నికల విజయాలు తాత్కాలికమైనవి కావచ్చు, కానీ 2025 పంచాయతీల్లో వైఫల్యం దీర్ఘకాలిక సమస్యలను ..మిగతా 2లో



# ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)**

గత భారాస ప్రభుత్వం ప్రజల్ని తాకట్టుపెట్టి రూ.8 లక్షల కోట్లు అప్పు చేసి వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేస్తే.. నేటి ఇందిరమ్మ ప్రభుత్వం వనరుల్ని ప్రతి ఒక్కరికీ పంచుతూ, ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో మన వనరులను మనమే వాడుకోవచ్చని విన్నవిస్తే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కోనాయిగూడెంలో రూ.2.25 కోట్లతో టీజీఎన్పీడీసీఎల్ నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఖమ్మం గ్రామీణ మండలం కామంచికల్లులో నిర్మించనున్న నూతన విద్యుత్తు ఉ పకేంద్ర నిర్మాణానికి అక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొంగులేటి లోవోల్టేజీ సమస్యను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సబ్‌స్టేషన్ మంజూరు చేయించామన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. వ్యవసాయం కోసం రూ.12,500 కోట్లతో 29 లక్షల పంపుసెట్లను రైతులకు అందించామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.8,600 కోట్లు చెల్లించామన్నారు. రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని గత ప్రభుత్వం మాటతప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఇన్ని పథకాలు అమలు చేస్తున్నందునే సర్పంచి ఎన్నికల్లో 65-70 శాతం కాంగ్రెస్ మద్దతుదారుల్ని ప్రజలు గెలిపించారన్నారు.

# పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే

### సెమి ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్

### రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్‌ది

### ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా

### మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కెటిఆర్ ఎదురుదాడి




**హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమి ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమిఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉ ంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు.

### ఆర్.కే.పురం ఫ్లైఓవర్ నిర్మాణ పనులపై అంచనాలు

# త్వరగా పూర్తి చేయాలి



మల్కాజిగిరి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) ఆర్.కే.పురం ఫ్లైఓవర్ (ఆర్ ఓ బి) నిర్మాణంపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శనివారంమల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆర్.కే.పురం ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై సమగ్రంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఆర్.కే.పురం ఆఫీసర్స్ కాలనీ వాసులు, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణంతో ఇండ్లు, దుకాణాలు కోల్పోయే ప్రమాదంలో ఉన్న పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కలిసి, తమ ఇండ్లు కోల్పోకుండా ఫ్లైఓవర్‌ను రీ%--%డిజైనింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే , సంబంధిత అధికారులతో కలిసి పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, ఇండ్లు, దుకాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులతో కలిసి పరిశీలిస్తామని తెలిపారు . ప్రజల ప్రయోజనాలే ప్రథమ లక్ష్యంగా ఫ్లైఓవర్ డిజైన్ ఉండాలని స్పష్టం చేశారు.అలాగే ఆర్.కే.పురం ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఆర్.కే.పురం ఆర్మీ స్కూల్ నుండి మిలిటరీ హాస్పిటల్ సమీపం వరకు ఆర్మీ భూమిలో రోడ్డు వెడల్పు చేసి పొడిగించే అంశంపై అన్ని కోణాల్లో సవివరంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు దీరెకాలిక ప్రయోజనం చేకూరేలా, ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే విధంగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయే నిర్వాసితులను వ్యక్తిగతంగా కలిసి, ఇండ్లు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం అందేలా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, అలాగే పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీ వి.బి. శ్రీనివాస్, %+నవీజ% ప్రాజెక్టు అధికారులు ఏఈ ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, జే.కే. సాయి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక కాలనీలు, బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## మీరు ఇచ్చిన వాగ్దానాలు నేను తప్పక నెరవేరుస్తా: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట ,డిసెంబర్ 27( నమస్తే ఉదయం) సర్పంచులు గా మీ గ్రామాలలో ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేరుస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని ఏ.వి. ఆర్ ఫంక్షన్ హాల్ లో కొత్తకోట,మదనాపురం మండలా ల గ్రామల కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లు ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉ మ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తర్వాత ఎక్కువ సర్పంచులను గెలిపించి నన్ను రెండో స్థానంలో నిలబెట్టినందుకు కాంగ్రెస్ పార్టీ సభ్యులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తకోట మండలంలో 24 సర్పంచుల గాను 21 మంది సర్పంచులను, నియోజకవర్గంలో 134, గ్రామపంచాయతీలో 97,మంది సర్పంచులను గెలిపించుకున్నామని చెప్పారు. బిఆర్ఎస్ పాలనలో సర్పంచులకు నిధులు, గ్రామాలలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు లే కానీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. 2029, లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అప్పుడు కూడా నేను ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఏప్రిల్ లో రెండో విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు ఇస్తానని అన్నారు. సర్పంచులుగా గ్రామాల్లో అభివృద్ధి చేస్తూ సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ముందు తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుల పై ఉ ందని పిలుపునిచ్చారు. రాబోవు ఎంపిటిసి,జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శులు బోయేజ్,కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు,వేముల శ్రీనివాసరెడ్డి,శేఖర్ రెడ్డి, రావుల జితేంద్ర నాథ్ రెడ్డి, రావుల కరుణాకర్ రెడ్డి, డాక్టర్ పీజే బాబు, టీ.సి నాగన్న, వెంకట్ నారాయణ, మహేష్, మిషేక్,సుభాష్, తదితరులు పాల్గొన్నారు.



## ఏ -11గా అల్లు అర్జున్

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

### చార్జిషీటు దాఖలు చేసిన పోలీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)**

పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందరరేగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ఛార్జ్‌షీట్ ఫైల్ అయ్యింది. 23 మందిపై అభియోగాలు నమోదు చేస్తూ ఛార్జ్‌షీట్ వేశారు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగినట్టు పోలీసులు నిర్ధారించారు. ఏ-1గా సంధ్య థియేటర్ మేనేజ్మెంట్, ఏ-11గా అల్లు అర్జున్ పేరును నమోదు చేశారు. సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం, అజాగ్రత్త కారణంగానే తొక్కిసలాట జరిగినట్లు నిర్ధారించడంతోపాటు.. 23 మందిపై ఛార్జిషీట్ నమోదు చేశారు. అల్లు అర్జున్, ఆయన మేనేజర్, వ్యక్తిగత సిబ్బందితో సహా 8మంది బౌన్సర్లపై ఛార్జిషీట్ నమోదు చేశారు. 2024 డిసెంబర్ 4న పుష్ప-2 బెనిఫిట్ షో సందరరేగా హైదరాబాద్ సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో అభిమానులను నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ కిందపడి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇద్దరిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రేవతి చనిపోయింది.

# కాంగ్రెస్ పార్టీకి గ్రేటర్ పీఠం దక్కేనా!

మొదటి పేజీ తరువాయి...

చూపిస్తోంది. తెలంగాణలో మైనార్టీలు (ముస్లింలు) బలంగా ఉన్న ప్రాంతాల్లో ఎంఐఎం వంటి పార్టీలు బిజెపి కు అడ్డంకి.

మొత్తంగా బిజెపి దేశంలో అధికారం ఉన్నప్పటికీ, రాష్ట్ర స్థానిక అంశాలు, మరో ప్రతిపక్ష బలం వల్ల వెనుకబడింది. భవిష్యత్తులో సంస్థాగతంగా బిజెపిని ప్రక్షాళన చేస్తే కొంతమేర మార్పు రావచ్చు. కాగా రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ సొంతంగా విజయం సాధించగలదా అనేది అనుమానమే.

జిహెచ్ఎంసి ఎన్నికలు గత 2020 సంవత్సరంలో జరిగాయి, 5 సంవత్సరాలు కాల పరిమితి తో ముగింపు దశలో ఉంది. కాగా 2026 ప్రారంభంలో జిహెచ్ఎంసి ఎన్నికలు జరగనున్నాయి. 2020లో బిఆర్ ఎస్ (అప్పటి టిఆర్ఎస్) 56 వార్డులు, బిజెపి 48, ఎంఐఎం 44, కాంగ్రెస్ కేవలం 2 గెలిచాయి. ప్రస్తుతం ఎన్నికలు ఇంకా జరగలేదు, ఈ దశలో కూడా జిహెచ్ఎంసి ఎన్నికలలో

కాంగ్రెస్ సొంతంగా విజయం సాధించడం కష్టమేనని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఎంఐఎం పార్టీ బలమైన శక్తిగా ఉంది, ఇది మైనార్టీ ఓట్లను చీల్చవచ్చు. కాంగ్రెస్ మైనార్టీలపై దృష్టి సారించినప్పటికీ, సొంతంగా మెజార్టీ రావడం అసంభవం అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి

పొత్తుల అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం కాంగ్రెస్, ఎంఐఎం,టిడిపి పొత్తు ఏర్పడవచ్చని అంచనా వేస్తున్నారు. అదేవిధంగా బిజెపి, జనసేన,బిఆర్ఎస్ స్వతంత్రంగా పోటీ చేయవచ్చు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేవంత్ రెడ్డి నాయకత్వానికి పరీక్షగా మారింది, ఇక్కడ కాంగ్రెస్ గెలిచినా జిహెచ్ఎంసి లో సొంత బలం లేదు. పంచాయతీల్లో కాంగ్రెస్ బలం గ్రామీణమే అని కొంత మేరకు నిరూపితమైంది. అర్బన్, హైదరాబాద్‌లో బిజెపి, బిఆర్ఎస్ గట్టి పోటీ ఇస్తున్నాయి. కుల గణన, బిసి రిజర్వేషన్లు జిహెచ్ఎంసి లో ప్రభావం చూపవచ్చు, కానీ అవి కాంగ్రెస్ పార్టీ సొంత విజయానికి సరిపోవు.

చివరిగా తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉన్నప్పటికీ, బిఆర్ఎస్ ప్రధాన ప్రత్యామ్నాయం కాగా బిజెపి ఇంకా నెమ్మదిగా ఎదుగుతోంది. జిహెచ్ఎంసి లో కాంగ్రెస్ సొంతంగా గెలవడం కష్టం,ఆ పార్టీకి పొత్తులు అవసరం. రాబోయే ఎన్నికలు తెలంగాణ రాజకీయ ముఖ చిత్రాన్ని మరింత స్పష్టం చేస్తాయి. అధికార పార్టీ అందలం ఎక్కాలంటే కొన్ని లెక్కలు మారాలి. పార్టీ నాయకుల వ్యవహార శైలి మారాలి. అధిష్టానం మాట ప్రక్కన పెట్టకుండా వినిపించుకోవాలి. ఆచరణలో పెట్టాలి.



## సమగ్ర పశు ఆరోగ్య సంరక్షణకు.. నట్టల నివారణ కార్యక్రమం

### పశు పెంపకం దారులు సద్వినియోగం చేసుకువాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం): పాడి పంట లతో పాటు పశు సంపద కూడా ముఖ్యమని, గొర్రెలు, మేకల పెంపకం దారులు వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ ముందు తాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో గొర్రెల, మేకల పెంపకం ప్రధాన జీవనాధారంగా ఉన్న కుటుంబాలకు, పశు సంవర్ధక శాఖఆధ్వర్యంలోనిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమం పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు,మాంస ఉత్పత్తి, ఉపాధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందన్నారు.జిల్లా లో గొర్రెలు, మేకలు కలిపి మొత్తం ఆరు లక్షల ఇరువై ఐదు వేల నూట అరవై (6,25160) ఉన్నాయని, ఇప్పటి వరకు 70 క్యాంపు లను నిర్వహించి, ఇప్పటి వరకు 1543 మంది రైతులకు చెందిన ఒక లక్ష తొంబై ఎనిమిది వేల ఐదు వందల నాలుగు (198504) గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు ని పంపిణి చేశామన్నారు. గొర్రెలు, మేకలకు సకాలంలో డివార్మింగ్ మందులు తాపించడం వలన అవి ఆరోగ్యం గా ఉంటాయని వాటిని పెంచుకునే ప్రతీ ఒక్కరు ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

#### నట్టల మందు వల్ల పశువులకు కలిగే లాభాలు

పశు సంపదను పెంచెందుకు జీవాలను ఆరోగ్యంగా ఉంచడానికి నట్టల మందు ఇవ్వడం వల్ల ఇది జీర్ణక్రియనుమెరుగుపరుస్తుందన్నారు.బరువు పెరగడానికి సహాయపడి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని,పశువులు చురుగ్గా ఉండేలా చేస్తుందన్నారు. మాంస ఉత్పత్తి పెరుగుతుంది బరువు పెరిగిన గొర్రెలు మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయించవచ్చని, ఒక్క గొర్రె సగటున 1%--%1.5 కిలోల వరకు అదనపు బరువు పెరిగే అవకాశం ఉందన్నారు. గొర్రెల మరణాలు తగ్గుతాయి ముఖ్యంగా పిల్ల గొర్రెల్లో (ల్యాంబ్స్) పురుగుల వల్ల వచ్చే మరణాలు తగ్గుతాయి. రోగబాధ (మోర్బిడిటీ) తగ్గి, మందల స్థిరత్వం పెరుగుతుందన్నారు. గొల్ల కులాల ఆదాయం పెరుగుతుంది ఆరోగ్యమైన గొర్రెలు ఎక్కువ ఉత్పాదకత కలిగి ఉండడం తో వాటిని అమ్మడం ద్వారా అధిక ఆదాయం వస్తుందని, గొర్రెలు, మేకలకు పశు వైద్య నిపుణుల సలహా మేరకు సరైన మోతాదులో, క్రమం తప్పకుండా నట్టల నివారణ మందును ఇవ్వడం ద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చన్నారు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా, ముందే పశు వైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.



## వాల్మీకి నగర్‌లో స్థానిక సమస్యలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన

కూకట్ పల్లి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ లో కాలనీకి అనుకొని ఉన్న ఔట్లెట్ వద్ద చెత్త పేరుకుపోవడంతో ఔట్లెట్ గుండా నీరు బయటికి పోకుండా కాలనీలోకి డ్రైనేజీ మురుగు నీరు రివర్స్ వస్తుందని స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ జలమండలి కార్మికులతో కలిసి పర్యటించడం శనివారం పర్యటించారు. ఔట్లెట్ వద్ద చెత్త పేరుకుపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని ఏఈ, జిహెచ్ఎంసి, ఏఈ రాధాకృష్ణ తో ఫోన్లో మాట్లాడి వెంటనే జెసిబి పంపించి అవుట్లెట్ వద్ద చెత్త తీసివేయమని ఆదేశించారు. అనంతరం జలమండలి మేనేజర్ అనిల్ తో ఫోన్లో మాట్లాడి నాలా లోపలికి పోయే విధంగా మూడు లేదా నాలుగు పైపులు వేసి సమస్య పునరావృత్తం కాకుండా చూడాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ పనులకు నిధులు మంజూరూ అయ్యాయని అతి త్వరలో చేపల మార్కెట్ నుండి కేతాన్ బ్రిడ్జి వరకు రిటర్నింగ్ వాల్ పనులు కూడా ప్రారంభమవుతాయని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీహరి చారి, ప్రధాన కార్యదర్శి అశోక్ చారి, సాయి రెడ్డి, రాము గౌడ్, శివ, మురారి, మోహిత్, ముజీబ్ తదితరులు పాల్గొనారు.



విశ్రాంత ఐఏఎస్ అధికారి దివంగత ఏవీఎస్ రెడ్డి జయంతి సందర్బంగా రాజేంద్రనగర్ లోని మానస హిల్స్ ఏవీఎస్ రెడ్డి కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఎన్ రాధాక్రిష్ణ, సంజీవ లు

- బుద్వేల్, నమస్తే ఉదయం



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న పోస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు

## రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు సన్మాణం

బుద్వేల్, డిసెంబరు 27 (నమస్తే ఉదయం) : క్రిస్మస్ పండుగ సందర్రేగా రాజేంద్రనగర్ మండలంలోని క్రైస్తవ చర్చీల అలంకరణ కు ప్రభుత్వం నుంచి ఒక్కొక్క చర్చికి రూ.30వేల చొప్పున ఇప్పించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను శనివారం పాస్టర్స్ ఫెలోషిప్ తరపున కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను సన్మానించి ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్, ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ కె నతానియేల్, రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఈ మనోహరం, క్రైస్తవ నాయకులు ఆర్ శ్రవణ్ కుమార్, పాస్టర్లు ఆనంద్ పాల్, బటు శ్రీకాంత్, జాన్ వెస్లీ, పాల్ దేవరాజ్, ప్రణీత్ బాబు, గుంటి డానియేల్, అరుణ్ కుమార్, ప్రమోద్, దినకర్, సోమారం రాజ్ కుమార్, పద్మ, కొర్నేలి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.




ఐ ఐ ఆర్ ఆర్ లో సమావేశమైన శాస్త్రవేత్తలు

## జన్యు సవరణ పరిశోధనలపై పురోగతిని సాదించాలి

రాజేంద్రనగర్, డిసెంబరు 27 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) లో జీనోమ్ ఎడిటింగ్ ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి న్యూ ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఏఆర్ఐ) డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస రావు, జాయింట్ డైరెక్టర్ (పరిశోదన) డాక్టర్ సి విశ్వనాథన్ లు హాజరైనారు. రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ(ఐఐఆర్ఆర్), జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ (ఐఐఓఆర్), జాతీయ చిరు ధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్)లలో అమలౌతున్న జన్యు సవరణ పరిశోధనల గురించి తెలుసుకున్నారు. జాతీయ వరి పరిశోధన సం స్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ లు తమ సంస్థలో చేపడుతున్న జన్యు సవరణ పరిశోధన ల గురించి వివరించారు.

## శివరాంపల్లిలో తాగుబోతుల వీరంగం

### అడ్డుకోబోయిన కస్టమర్ తలపై బీరుతో కొట్టిన మందుబాబు

రాజేంద్రనగర్, డిసెంబరు 27 (నమస్తే ఉదయం) : శివరాంపల్లిలోని ఓ బార్ లో బిల్లు చెల్లించే విషయంలో జరిగిన ఘర్షణ లో ఓ వ్యక్తి తల కు తీవ్ర గాయాలైనాయి. ఈ సంఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. శివరాంపల్లి బిగ్ డాడి బార్ లో సద్దాం మేనేజరు గా పనిచేస్తున్నాడు. హసన్ నగర్ కు చెందిన ఆరిఫ్ గత అదివారం తన స్నేహితుడు తో కలసి బిగ్ డాడి బార్ లో మద్యం సేవించేందుకు వెళ్లాడు. మద్యం సేవించిన అనంతరం బిల్లు కట్టే విషయంలో మేనేజరు తో వాగ్వివాదానికి దిగాడు. మరో టేబుల్ పై మద్యం సేవిస్తున్నఇంద్రానగర్ కు చెందిన షేక్ హాజీ గోడవ ను గుర్తించి అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. ఆరిఫ్ కోపం లో షేక్ హాజీ తలపై బీరు బాటిల్ తో దాడి చేశాడు. దీంతో హాజీ తల కు తీవ్ర గాయాలైనాయి. షేక్ హాజీ ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. హాజీ పై దాడికి పాల్పడిన ఆరిఫ్ ను అఫీస్ చేసి రిమాండ్ కు తరలించారు.



గాయపడ్డ షేక్ హాజీ



## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


మల్కాజిగిరి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం) విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్ లో గల వివేకానంద పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన తొమ్మిది, 10వ తరగతి గదులను ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ.... ఉత్తమ్ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న వివేకానంద పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి లాభపక్ష లేకుండా నామమాత్రపు ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు విద్యాబోధన అందించడం అభినందనీయం అని పేర్కొన్నారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులను ఉత్తమ ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యా విద్యా బోధనలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు విద్యార్థులు కూడా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని పేర్కొన్నారు అనంతరం ఉత్తమ్ నగర్ కాలనీలో ఉన్న పలు సమస్యలను సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉత్తమ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయకుమార్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కెప్టెన్ సాయిబాబా పాఠశాల కరస్పాండెంట్ ఆర్గనైజ్డ్ సాయిబాబాగౌడ్ బెనర్జీ ప్రిన్సిపాల్ సంధ్య నాతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## మౌలాలి దర్గా అన్యూల్ ఉర్స్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం) మౌలాలి దర్గా అన్యూల్ ఉర్స్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మౌలాలి దర్గా వద్ద జనవరి 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్న అన్యూల్ ఉర్స్ ఉత్సవాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమగ్రంగా కల్పించాలని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ సందర్రేగా ఈ రోజు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో %+నవీజ% ఇంజనీరింగ్, శానిటేషన్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉర్స్ ఉత్సవాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఎర్పాట్లపై ఎమ్మెల్యే ముఖ్య ఆదేశాలు ఉర్స్ ఉత్సవాల కాలంలో ప్రతిరోజూ సమర్థవంతమైన పారిశుధ్య నిర్వహణ చేయాలి జలమండలి ద్వారా ప్రతిరోజూ మూడు ట్యాంకర్లతో త్రాగునీటి సరఫరా కల్పించాలి భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలి విద్యుత్ అవసరాల కోసం అదనపు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి ఉర్స్ ప్రాంగణం , పరిసర ప్రాంతాల్లో తగినంత విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి ఉర్స్ ఉత్సవాల నిర్వాహకులు తమ అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకుని అన్ని సౌకర్యాలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు: %+నవీజ% ఇంజనీరింగ్ అధికారులు డీఈ మహేష్, లౌక్య, ఏఈలు మధురిమ, సత్యలక్ష్మి, ఏఎంహెచ్ఓ డాక్టర్ మంజుల, ఎలక్ట్రికల్ ఏడీఈ శ్రీనివాస్ రెడ్డి, స్ట్రీట్ లైట్స్ డీఈ విజయ్ కుమార్, ఏఈ వెంకటేష్, మౌలాలి దర్గా ఉర్స్ ఉత్సవాల నిర్వాహకులు సూపరిండెంట్ మీర్ అష్రఫ్ అలీ, రజా అలీ, సోహెల్, షబ్బీర్, బీఆర్ఎస్ నాయకులు అమిరుద్దీన్, ఉస్మాన్, ఇబ్రహీం, భాగ్యనంద్, వంశీ ముదిరాజ్, నర్సింగ్ రావు, శైలేందర్, నవాబ్, ఉష, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



కుస్తీ పోటీలలో తలపడుతున్న మల్ల యోధులు

## ఆకట్టుకుంటున్న కుస్తీ పోటీలు

బుద్వేల్, డిసెంబరు 27 (నమస్తే ఉదయం)బీ కుస్తీ పోటీలలో యువత చురుకుగా పాల్గొనడం సంతోషకరం అని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. అత్తాపూర్ రాంబాగ్ రామాలయం మైదానం లో జరుగుతున్న సర్దార్ వల్లభాయి పటేల్ కేసరీ కుస్తీ పోటీలను శనివారం ఆయన తిలకించారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ, ఏడు సంవత్సరాలుగా రాంబాగ్ లో గొరిగె రాజు పహిల్వాన్ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహించడం సం తోషకరమన్నారు. నాలుగు రోజుల పాటు జరుగుతున్న ఈ పోటీలలో 400 మంది యువతీ య వకులు పాల్గొంటుండటం చాలా సుభ పరిణామం అన్నారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు. బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, వై.శ్రీదర్, షాబాద విజయ్ కుమార్, సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్, నాయకులు ఎం.రామేశ్వర్ రావు, ఎం బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



పోటీలను తిలకించి పరిచయం చేసుకుంటున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

# జనగామ జిల్లా రాష్ట్రంలోనే యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజ

### జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం): యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందని అదనపు కలెక్టర్ బెన్షలోమ్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షలోమ్ , జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని, ఇతర వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జనగాం, లింగాలఘణపూర్ మండలాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా విక్రయ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియా సంచులు సరిపడినంతగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే డీలర్లకు సూచనలు జారీ చేస్తూ, యాప్ ద్వారా బుకింగ్ ఐడి తో రైతు వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా, తక్షణమే యూరియా విక్రయ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. బుకింగ్ ఉన్నప్పటికీ విక్రయంలో ఆలస్యం చేయడం లేదా పెండింగ్‌లో ఉంచద్దని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు తాము సాగు చేస్తున్న పంటకు మాత్రమే, పంట దశను బట్టి అవసరమైన సమయంలోనే యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులందరూ యూరియా కొనుగోలుకు తప్పనిసరిగా యూరియా బుకింగ్ యాప్‌ను వినియోగించాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరానికి అనుగుణంగా సరిపడిన నిల్వలు అందుబాటులో ఉంటాయన్నారు. డిజిటల్ సాంకేతికత ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడంలో, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేస్తున్న ఈ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఏ అధికారిక ఎరువుల విక్రయ కేంద్రం నుండైనా యూరియాను సులభంగా బుక్ చేసుకునే సౌకర్యం కలిగిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారులు (ఏఓ లు), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఈఓ లు), ఎరువుల డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పంట దశను బట్టి అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకోవాలన్నారు. మొత్తం సీజన్ అవసరాన్ని ఒకేసారి బుక్ చేసుకోవడానికి తొందరపడవద్దన్నారు. రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా గమనించదగ్గ విషయం ఏమిటంటే జనగామ జిల్లా రాష్ట్రంలోనే యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజలో ఉందన్నారు. కేవలం 5 రోజుల వ్యవధిలో (22 డిసెంబర్ 2025 నుంచి 26 డిసెంబర్ 2025 వరకు) జనగాం జిల్లాలో మొత్తం 50,377 యూరియా సంచులు యాప్ ద్వారా బుక్ చేయబడటం రైతుల విశ్వాసాన్ని, యాప్ విజయాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు.

**యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు కలిగిన ముఖ్య ప్రయోజనాలు:**

పట్టా పాస్ బుక్ నంబర్, పంట వివరాలతో సులభంగా బుకింగ్ అందుబాటులో ఉన్న యూరియా కోటా స్పష్టంగా కనిపించడం సమీపంలోని అధికారిక విక్రయ కేంద్రం ఎంపిక అవకాశం ఎరువుల దుకాణాల వద్ద రద్దీ తగ్గింపు అక్రమాల, విక్రయాలకు అడ్డుకట్ట

రైతుల సమయం, ఖర్చు ఆదా

# నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### సిఐ సత్యనారాయణ రెడ్డి


జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం): గాలిపటాల సీజన్ దృష్ట్యా జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి , ఎస్ఐ చెన్నకేశవులు, పోలీస్ సిబ్బందితో కలిసి జనగాం పట్టణ పరిధిలోని వివిధ దుకాణాలు, వాణిజ్య కేంద్రాలలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా అక్రమంగా మాంజాను నిల్వ చేసి విక్రయిస్తున్న దుకాణదారులను హెచ్చరించి, చట్ట విరుద్ధంగా మాంజా విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలిపారు. మాంజా వాడకం వల్ల ప్రజలకు, ముఖ్యంగా పిల్లలు, యువత, పక్షులకు ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం చైనా మాంజాను పూర్తిగా నిషేధించిందని వివరించారు. ప్రజలు భద్రతను దృష్టిలో ఉంచుకుని నిషేధిత మాంజాను కొనుగోలు చేయకూడదని, విక్రయించకూడదని సూచించారు. ఈ తనిఖీల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, రాబోయే పండుగలు గాలిపటాల సీజన్ దృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీస్ అధికారులు తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, అక్రమ మాంజా విక్రయాల సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.






# జే.ఎస్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు వితరణ

కొత్తకోట డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని వృద్ధులకు, చిన్నపిల్లలకు,యాచకులు, గుడిసెలలో ఉంటూ సంచార జీవనం చేసుకునేవారికి 70 నిరుపేద కుటుంబాలకు జె.ఎస్. రాములు ఫౌండేషన్ స్వఛరేద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు అందజేసారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాకులు మాట్లాడుతూ రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చలి బారి నుండి రక్షణ కొరకు జన ప్రగతి సేవా చారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ వ్యవస్థాపకులు శరత్ చంద్ర,సహకారంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరముల నుండి ప్రతి సంవత్సరం చలికాలంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని, సేవా కార్యక్రమంలో జె. ఎస్.ఆర్ ఫౌండేషన్ ఎల్లవేళలా బీద ప్రజలను ఆదుకునే దిశగా అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు సతీష్ రాజు,కర్ణ కుమార్, మోహన్,విజయ్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్కు నామినేషన్ వేసిన కోట రాంచంద్రారెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు జరగబోయే 2026 ఎన్నికలలో 'సభ్యుడు' పదవికి కోట రామచంద్ర రెడ్డి శనివారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న న్యాయవాదులకు తన వంతుగా సేవలు అందిస్తానని మీరు ఓటు వేసే గెలిపించాలని కోరారు. 2026 జనవరి 30వ తేదీన జరగనున్న ఈ ఎన్నికల్లో మీ ఓటును మొదటి ప్రాధాన్యత ఓటుతో నన్ను ఆశీర్వదించి, మీ మద్దతు ఇవ్వాలని ఆయన న్యాయవాదులను అభ్యర్థించారు. మీ ప్రతి ఒక్కరికీ , మన న్యాయవాద సోదర వర్గానికి నా వంతుగా ఉత్తమ సేవలు అందిస్తానని మీకు హామీ ఇస్తున్నానన్నారు.

# రాయచూర్ రూరల్ ఎమ్మెల్యే సన్మానించిన వాల్మీకి సంఘం నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 ( నమస్తే ఉదయం)శనివారం గద్వాల పట్టణంలోని నల్లకుంట కాలనీలో గల వాల్మీకి భవన్ లో వాల్మీకి , వాల్మీకి ఉద్యోగ సంఘం వారి ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్ ల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం రాయచూరు రూరల్ ఎమ్మెల్యే దద్దల్ బసనగౌడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయచూర్ రూరల్ ఎమ్మెల్యే దద్దల్ బసన్నగౌడ్ ను ధరూర్ మండలం వాల్మీకి సంఘం నాయకులు పార్చర్ల అంజినాయుడు శాలువాతో సత్కరించారు.





# వైభవంగా అయ్యప్ప స్వామి శోభాయాత్ర

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)అయ్యప్పస్వామి శోభాయాత్రను శనివారం సాయంత్రం గద్వాల పురవీధుల్లో వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో పురవీధులు మార్మోగాయి. స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వామిని కీర్తిస్తూ సాగిన శోభాయాత్ర అందరిలో భక్తి భావాన్ని నింపింది. వందలాది మంది అయ్యప్ప స్వాములు, భక్తజన వాహినితో శోభాయాత్ర ఆసాంతం ఘనంగా నిర్వహించారు. గద్వాల పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నుండి ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఎక్కించి భీంనగర్, కృష్ణవేణి చౌరస్తా మీదుగా పురవీధుల గుండా తిప్పుతూ అత్యంత వైభవోపేతంగా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా భక్తులు మొక్కులు సమర్పించారు. అయ్యప్ప మాలాధారణ స్వాములు, భక్తిపాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

# జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం

### నిబంధనలకు విరుద్ధంగా చ్కెనా మంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మంజా పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లా లో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఒక ప్రకటనతో తెలిపారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా %ఝిఎయిఝు% ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, ఈ చ్కెనా మంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , చ్కెనా మంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మంజాను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందరాలే అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు. చైనా మంజా పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం కేసులు నమోదు చేస్తామనింతెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చ్కెనా మంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చ్కెనా మంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చ్కెనా మంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో 2026 – 27 విద్యా సంవత్సరానికి ఆయా గురుకులాల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్ష రాసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ప్రవేశ పరీక్షకు సంబంధించిన కరపత్రాలను గురుకుల విద్యాలయాల అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో అయిదవ తరగతితో పాటు ఆరు నుంచి తొమ్మిదవ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు 2026 జనవరి 21 లోగా ఆన్లైన్లో సంబంధిత వెబ్సైట్లో విద్యార్థుల ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బోనఫైడ్, ఫోటో, విద్యార్థి సంతకంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆయా తరగతుల్లో ప్రవేశాలు పొందేందుకు ఫిబ్రవరి 22న ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయకర్త శోభారాణి, ప్రిన్సిపాల్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# ఐకమత్యంగా వాల్మీకులు అన్ని రంగాల్లో రాణించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)వాల్మీకులు ఐకమత్యంగా ఉండి అన్నిరంగాల్లో రాణించి ఆర్థి కంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని రాయచూర్ రూరల్ ఎమ్మెల్యే దద్దల్ బసనగౌడ పిలుపునిచ్చారు. శనివారం గద్వాల పట్టణంలోని నల్లకుంట కాలనీలో గల వాల్మీకి భవన్ లో వాల్మీకి మరియు వాల్మీకి ఉద్యోగ సంఘం వారి ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం రాయచూరు రూరల్ ఎమ్మెల్యే దద్దల్ బసనగౌడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అవసరమైన భవిష్యత్ కార్యాచరణను రూపొందించాలన్నారు. కర్ణాటక రాష్ట్రం లాగానే తెలంగాణలో కూడా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. వాల్మీకిలు కేవలం ఒక కులానికే పరిమితం కాకుండా, సమాజ గమనాన్ని మార్చే శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నప్పుడే మన హక్కులను సాధించుకోగలమని ఆయన సూచించారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోని వాల్మీకి సోదరుల మధ్య ఉన్న బంధాలను వెలకట్టలేము అని కొనియాడారు. వాల్మీకి యువత విద్యతోపాటు రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి వాల్మీకి సంఘాలను బలపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు రాయచూరు రూరల్ ఎమ్మెల్యే జమ్మిచేడులోని జములమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమ్ములమ్మ ఆలయ చైర్మన్ వెంకట్రాములు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, రాష్ట్ర మాజీ వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, వాల్మీకి సంఘం గద్వాల తాలుకా అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# నేనూ పెన్షనర్ బిడ్డనే:

### ఎమ్మెల్యే బండ్ల భావోద్వేగం

### విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి భరోసా

### హెల్త్ కార్డుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

### కర్నూలు, రాయచూరులో వైద్య సేవలు అందేలా కృషి

### పెన్షనర్లకు అండగా ఉంటానన్న గద్వాల ఎమ్మెల్యే

### ఘనంగా సన్మాన కార్యక్రమం - పాల్గొన్న సంఘం నేతలు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 ( నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డులో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 43వ జాతీయ పెన్షనర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన తండ్రి కూడా పెన్షనర్ అని పేర్కొన్న ఎమ్మెల్యే, పెన్షనర్లకు తాను కుటుంబ సభ్యుడినేనని భావోద్వేగంగా చెప్పారు. విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. హెల్త్ కార్డుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి,కర్నూలు%--%రాయచూరు ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, పెన్షనర్లు పాల్గొన్నారు.



# పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారం పొందే హక్కు ఉంది

### ప్రభుత్వ అధికారులకు సమాచార హక్కు చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి


### అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) బెన్షలోమ్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం): సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005, ద్వారా పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారం పొందే హక్కును కలిగిందని, తద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) బెన్షలోమ్ అన్నారు. మర్రి చెన్నారెడ్డిమానవ వనరుల అభివృద్ధి సంస్థ వరంగల్, రీజినల్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ శాఖల అధికారులకు కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో ఆర్టిఐ చట్టం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు ఆర్టిఐ సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) పై పూర్తి అవగాహన తప్పనిసర అని పేర్కొన్నారు. ప్రజలు అడిగే సమాచారాన్ని సరైన సమయంలో, ఖచ్చితత్వంతో అందించాలీ అంటే చట్టం లో ఉన్న అన్ని అంశాలు క్షుణ్ణంగా తెలిసి ఉండాలన్నారు. ప్రతి కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పిఐఓ), అప్పీలేట్ అథారిటీలు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ శిక్షణ లో భాగం గా రీజినల్ ట్రైనింగ్‌మేనేజర్ మార్గం కుమార్ స్వామి, ట్రైనర్ ఈ.మోహన క్రిష్ణ, జిల్లా కోఆర్డినేటర్ లు చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు తీసుకోవలిసిన చర్యల పైన, చట్టం లోని నిబంధన లను అధికారులకు వివరించారు.

# సర్పంచ్‌గా గెలుపొందిన ఫోటోగ్రాఫర్ ను సన్మానించిన ఫోటో గ్రాఫర్లు..



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(నమస్తే ఉదయం): జిల్లా లోని కొడకండ్ల మండలం, గిర్నీ తండ (మొండ్రాయి ) గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో గిర్నీ తండ (మొండ్రాయి) లో ఫోటో గ్రాఫర్ దారావత్ సుధీర్ గెలుపొందడంతో దేవరుప్పుల మండల ఫోటోగ్రాఫర్స్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో యూనియన్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ఉపాధ్యక్షుడు నల్ల సతీష్, జనగామ జిల్లా నాయకులు అమృతం అంజనేయులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు బండారి యాదగిరి, గుమ్మడవెల్లి సోమన్న, నల్ల నర్సింహా, వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి:పిసిసి పరిశీలకులు

### ఆడే గజేందర్, గౌరి సతీష్



భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరించిన పీసీసీ అబ్జర్వర్లు ఆడే గజేందర్, గౌరి సతీష్ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)లికాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని పిసిసి పరిశీలకులు ఆడే గజేందర్, గౌరి సతీష్ లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారంభూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పిసిసి పరిశీలకులు ఆడే గజేందర్, గౌరి సతీష్ కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు సమావేశంలో నాయకులు, కార్యకర్తల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందరరేగా ఆడే గజేందర్ మాట్లాడుతూ... పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అందరి సమ్మతితో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ ఏర్పాటు అవుతుందని స్పష్టం చేశారు పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త భాగస్వామ్యం అవసరమని, కష్టపడే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యురాలుగా గెలిపించండి

### న్యాయవాది డాక్టర్ సుభాషిణి గుడిమల్ల



బుద్వేల్, డిసెంబరు 27 (నమస్తే ఉదయం): మహిళా సాధికారత కోసం పోరాడుతున్న తనను తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలుగా గెలిపించాలని ప్రముఖ న్యాయవాది డాక్టర్ సుభాషిణి గుడిమల్ల కోరారు. న్యాయవాద రంగంలో మహిళల ప్రాతినిధ్యం కావాలని సుప్రీం కోర్టు వరకు వెళ్లనున్నారు. 2026 జనవరి 30 న జరుగనున్న తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో సేవా దృక్పథం, సామాజిక కోణంలో పనిచేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు. డబ్బు ప్రవాహం బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఉండరాదన్నారు. ప్రతి న్యాయవాది ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 25 మంది సభ్యులకు ఓటు వేయాలని మొదటి ప్రాధాన్యత ఎవరికో తెలుపుతూ వన్, టూ, త్రీ అని పేరు పక్కన రాయాల్సి ఉంటుందన్నారు.




రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం

## రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం కిస్మత్ పూర్‌లో

రాజేంద్రనగర్, డిసెంబరు 27 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం కిస్మత్పూర్ లోని పూర్వ బండ్లగూడ మునిసిపల్ కార్పోరేషన్ భవనంలోకి వెళ్లనుంది. ఈ భవనం విశాలంగా ఉండటం, ప్రస్తుతం ఖాళీగా ఉండటంతో రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాలన్ని అక్కడికి మారుస్తున్నారని తెలుస్తుంది. శనివారం ఆ భవనంలోనే రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం అధికారులు సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో రాజేం ద్రనగర్ డివిజన్ తో పాటు బండ్లగూడ జాగీర్, కిస్మత్పూర్, హైదరాకోట్ డివిజన్లు ఉండటంతో కిస్మత్పూర్ లో గతంలో నిర్మించిన బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ భవనం అనుకూలంగా ఉంటుందని అధికారులు బావిస్తున్నారు. పైగా మూడు జీవిజన్లు అక్కడికి దగ్గరగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది.

**అత్తాపూర్ సర్కిల్ గా పూర్వ రాజేంద్రసగన్ సర్కిల్ కార్యాలయం :**

ఇప్పటి వరకు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం గా కొనసాగిన భవనాన్ని ఇక మీదట అతాపూర్ సర్కిల్ కార్యాలయం గా మార్చనున్నారు. నూతనంగా ఏర్పాటైన అత్తాపూర్ సర్కిల్ కు సరైన కార్యాలయం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం పరిధిలోకి అత్తాపూర్, హైదర్‌రీడ, సులేమాన్ నగర్, శాస్త్రీపురం, మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లు రానున్నాయి. అందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

**రెండు చోట్ల జోనల్ కార్యాలయాలు :**

ఇది వరకే ప్రకటించినట్లు (పూర్వ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం) అంటే నూతనంగా ఏర్పాటు కానున్న అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం తో పాటు కిస్మత్పూర్ లో ఏర్పాటు కానున్న రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాలల నుంచి జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి పాలన కొనసాగించనున్నారని తెలుస్తుంది.

**ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు : బి. సురేందర్ రెడ్డి , రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ :**

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని కిస్మత్పూర్ కు మార్చడం లేదు. దానిపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయానికి రంగులు వేస్తున్నందున కిస్మత్పూర్ లో గల కార్యాలయంలో సమావేశం నిర్వహించాం. రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయ 0 మాత్రం కిస్మత్పూర్ తో పాటు రాజేంద్రనగర్ సర్కిల్ (బుద్వేల్) లో గల కార్యాలయాల నుంచి కొనసాగుతుంది.

## వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలకు పూర్తి స్థాయి పాలకమండళ్లను నియమించాలి



డాక్టర్ బి విద్యా సాగర్, టాసా మాజీ అధ్యక్షులు




పశు వైద్య విశ్వవిద్యాలయం



ఉద్యాన విశ్వవిద్యాలయం




వ్యవసాయ విశ్వవిద్యాలయం

రాజేంద్రనగర్, డిసెంబరు 27(నమస్తే ఉదయం) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాలకు పూర్తి స్థాయి పాలకమండళ్లు లేకపోవడంతో విశ్వవిద్యాలయాలలో పాలన గాడి తప్పుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వర్శిటీలలో పారదర్శకత లోపించి నిర్వీర్యం అయ్యే ప్రమాదాలు కనిపిస్తున్నాయి. పాలకమండలి లో ప్రజా ప్రతినిధులు, శాసనసభ, పార్లమెంటు సభ్యులు సభ్యులుగా ఉండాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి పాలకమండలి లో ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. దీంతో వర్శిటీలలో వ్యక్తిగత పోకడలు, నియంత ృత్వ ధోరణి కొనసాగుతోందన్న విమర్శలు బలంగా ఉన్నాయి. వర్శిటీలలో ఎన్నికైన అధ్యాపక, ఉద్యోగ సంఘాలను కూడా వైస్ చాన్సలర్లు పట్టిం చుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పది సంవత్సరాలుగా ఈ తంతు కొనసాగుతోం దని అద్యాపకులు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివ ృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రి ఎ రేమత్రెడ్డి స్పందించి వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలకు పూర్తి స్థాయి 5. పాలకమండళను నియమించాలని శాస్త్రవేత్తలు కోరుతున్నారు. పాలకమండళు పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల ప్రమోషన్లలో, బదిలీలలో అవకతవకలు జరిగినా, ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక అద్యాపకులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీసీ ల అవకతవకల వల్ల యూనివర్శిటీల ఆర్థిక పరిస్థితి దిగజారిపోతుందని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను లెక్క చేయకపోవడం, కోర్టు తీర్పులను ఖాతరు చేయకపోవడం, తమకు అనుకూలమైన వ్యక్తులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడం లాభం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్శిటీ ఉన్నతాధికారులకు సరైన అధికారాలు ఇవ్వకపోవడం కూడా జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. యూనివర్శిటీలలో పాలన ను గాడిలో పెట్టాలంటే ప్రజా ప్రతనిధులతో కూడిన పాలకమండలి ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై ముఖ్యమం త్రి వ్యవసాయ శాఖ మంత్రులు ద ృష్టి సారించి మూడు విశ్వవిద్యాలయాలకు పూర్తి స్థాయి పాలకమండళ్లను నియమించాలని కోరుతున్నారు.

**పూర్తి స్థాయి పాలకమండళ్లను ఏర్పాటు చేయాలి : డాక్టర్ బి విద్యాసాగర్ :**

వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాలకు పూర్తి స్థాయి పాలకమండళ్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాసా) మాజీ అధ్యక్షులు డాక్టర్ బి విద్యాసాగర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి వర్శిటీలల పాలకమండళ్లలో ప్రజా ప్రతినిధులకు చోటు లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకువెళ్లాలన్నా. అవకతవకల గురించి చెప్పాలనుకున్నా ఎవరిని సంప్రదించాలో తెలియడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి విశ్వవిద్యాలయాలలో పూర్తి స్థాయి పాలకమం డళ్లను ఏర్పాటు చేయాలన్నారు.



## వెంకటేశ్వర నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ప్రమాణస్వీకారం

### బస్తిలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం..బస్తి ప్రజలకు నూతన కార్యవర్గం హామీ

కూకట్ పల్లి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల వెంకటేశ్వర నగర్ నూతన వెలేరే అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్, కోశాధికారిగా ఇ. అరవింద్, కార్యవర్గ సభ్యులు గౌరవ సలహాదారులు సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకటస్వామి సాగర్, భీమ్ రావు చేతుల మీదుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతినిధి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, సోములు, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్, రవి చందర్, మురళి, యాదగిరి, రమేష్ చారి, అశోక్, శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్ధులు, సాయిరాం, నర్సింహా, చంద్ర సాగర్, సోమేశ్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ డిప్యూటీ కమిషనర్‌గా తిప్పర్తి యాదయ్య



మల్కాజిగిరి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)అల్వాల్ డిప్యూటీ కమిషనర్ గా తిప్పర్తి యాదయ్య శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందరరేగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ... అల్వాల్ సర్కిల్ అభివ ృద్ధికి పాటుపడతానన్నారు. నిత్యం సర్కిల్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులను ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలి

### వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ ఆశా నగర్ హైటెన్షన్ లైన్ రోడ్డు లోని నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందరరేగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాండు గౌడ్, పోశెట్టిగౌడ్, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గౌరవించడమే నిజమైన సంస్కారం

### సీనియర్ పాత్రికేయుడు రాహుల్ ప్రదీప్



కూకట్ పల్లి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) తల్లిదండ్రులను గౌరవిస్తూ, వారిని మన సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలని, రాబోయే తరాలకు మనమే ఆదర్శంగా నిలవాలని సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ ప్రదీప్ అన్నారు. కూకట్పల్లి భాగ్యనగర్ కాలనీలో తమ తల్లిదండ్రులు దాసరి శ్రీనివాసరావు, ప్రసన్నల జ్ఞాపకార్థం ప్రతి శనివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమం నేటితో 28వ వారానికి చేరుకుందని పేర్కొన్నారు. ఈ సందరరేగా నిర్వాహకులు మాట్లాడుతూ, అమ్మానాన్నల పేరుతో ప్రతి వారం దాదాపు వెయ్యి మందికి అన్నదానం చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులే మనకు ప్రత్యక్ష దైవమని, వారికి ఎలాంటి కష్టం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా మానవత్వం, సేవాభావం, కుటుంబ విలువలు మరింత బలపడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానించిన శివరాంపల్లి గ్రామస్తులు.

## సమిష్టి కృషితో అభివృద్ధి సాధించుకోవాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### పంతం నెగ్గించుకున్న శివరాంపల్లి గ్రామస్తులు


### శివరాంపల్లి ని రాజేంద్రనగర్ డివిజన్ లో కలిపిన అధికారులు

రాజేంద్రనగర్, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) సమిష్టి క ృషితో అభివ ృద్ధి సాధించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం శివరాంపల్లి గ్రామాన్ని రాజేంద్రనగర్ లో కలపడానికి సహకరించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గ్రామస్తులుమర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు.జిహెచ్ఎంసి డివిజన్ ల విభజనలో శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్ లో కలపడాన్ని వ్యతిరేకించిన గ్రామస్తులు ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్నారు.శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ వివిధ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లో కలపాలంటూ 300 లకు పైగా ఫిర్యాదులు రావడంతో అధికారులు శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లోకి అధికారులు కలిపారు. శివరాంపల్లి ని రాజేంద్రనగర్ లో కలపడాన్ని స్వాగతించారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో శాగా ప్రతాపరెడ్డి ,రాగిశెట్టి యాదిరెడ్డి ,పెండ్యాల చంద్రమోహన్, పడమటి శ్రీధర్ రెడ్డి ,మాదురి ప్రభాకర్ రెడ్డి, బండారి శంకర్, దాసరి రమేష్, జీవన్ దాస్, సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, సదాల నరేందర్ రెడ్డి, చెన్నా రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, మోహన్ రావు,రామక ృష్ణ లు పాల్గొన్నారు.

## స్వర్గీయ తోట పోషట్టి కుటుంబానికి ఎంపీ గోడం నగేష్ పరామర్శ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం) ఇటీవల మ ృతి చెందిన నేరడిగొండ మండలం వడ్దూరు గ్రామానికి చెందిన తోట పోషట్టి కుటుంబ సభ్యులను ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ పరామర్శించారు. ఈ సందరరేగా మ ృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ ...స్వర్గీయ తోట పోషట్టి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొని, వారి కుటుంబానికి తగిన సహాయ సహకారాలు అందేలా క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాటిపల్లి గంగాధర్ రావు, కనపర్తి చంద్రకాంత్, గాదె శంకర్, పీవీ రమణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివ ృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

## కోటి 25 లక్షలతో ఉప్పల్ న్యూ భారత నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి( ఉప్పల్ డివిజన్ ) డిసెంబర్ 27 ( నమస్తే ఉదయం ):-1 కోటి 25 లక్షల రూపాయలతో న్యూ భారత్ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం 1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని స్థానిక కార్పొరేటర్ ఉచిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ డివిజన్ అభివ ృద్ధిలో భాగంగా ఉప్పల్ డివిజన్ లో పనులు వేగంగా సాగుతున్నాయని స్థానిక కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్త ృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో కోటి 25లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి ప్రేవేక్షించారు.తొందరలోనే న్యూ భారత నగర్ కాలనీ లో సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు పూస మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ మెట్టు కనక రెడ్డి, బండి మల్లారెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కప్పరి యెల్లేష్ కుమార్, గుడి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు వేముల దుర్గారెడ్డి, సుగామంచి చౌడమ్మా, గుండ్లపల్లి మాలతి, తుంగ వెంకటమ్మ మరియు అన్నపురెడ్డి వెంకటరెడ్డి పంగ నరసింహారెడ్డి, దోమకొండ నర్సింలు, పూల లీగం, సల్ల ప్రభాకర్ రెడ్డి, రవి యాదవ్ మీశ్రీ లాల్ గొందే, కే వెంకట సుబ్బారావు న్యూ భరత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## పట్టుదలతో చదివితేనే ఉన్నత చదువుల్లో రాణిస్తారు:మాజీ ఎమ్మెల్సీ కోదండరాం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 27 ( నమస్తే ఉదయం ):-పట్టుదలతో చదివితేనే ఉన్నత చదువుల్లో రాణిస్తారని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని రోజరీ రోజరీ హై స్కూల్ వెస్ట్ వెంకటాపురం 21వ వార్షికోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా పాల్గొని వార్షికోత్సవ వేడుకలను తిలకించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో చదివితేనే ఉన్నత చదువుల్లో రాణిస్తారని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. స్కూల్ కరస్పాండెంట్ ఈఎస్ లక్ష్మణరావు ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి ఈగ లావణ్య క ృష్ణ తదితరులు పాల్గొన్నారు. సాంస్క ృతిక కార్యక్రమం లు చూపరులను ఆకట్టుకున్నాయి తదనంతరం నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733